### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:19

# పరిశుద్ధాత్మతో నిజమైన బాప్తిస్మము

## (The Real Baptizm with the Holy Ghost.)

యెహెూను 3:3–8

ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేదని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

ఈలోకములో యున్న ప్రతిదానికంటెను, పరిశుద్ధాత్మ తప్పక నీకు ఎక్కువ ప్రాముఖ్యమైయున్నది. నీపరువు ప్రతిష్టలు, నీ జీవితము, నీ ఉద్యోగము, మరియు నీకున్న ప్రతిదానికంటే అది ఎక్కువైనది. నీవు దానిని పొందువరకు తప్పక ఆగకూడదు. నీవు దానిని తప్పక పొందవలసియున్నది. అది తప్పక అత్యున్నతమైనది.. నీవంటావు, సరే నేను పనిచేసే స్థలములో నేను వారికి భయపడుచున్నాను. నేను నాభర్తకు భయపడుచున్నాను. మై.. "భయపడవద్దు, అది మొదటి స్థానములో యుందనిమ్ము". సరే బ్రదర్ బ్రైన్హాం, ఈదినములలో ఒక దినమున నేను దానిని పొందుటకు ఎదురుచూచుచున్నాను". ఈదినములలో ఒక దినమునకాదు, ఇప్పుడే. ఇదే ఆ సమయము. "నేను దేనినైనా చేయుటకు ముందు, అదే మొదటగా వుండునుగాక. ఇప్పుడే నేను దానిని పొందాలి". సాహసముతో, అది మన ప్రశ్నకు జవాబిచ్చుటకు సహాయపడుతుంది. నీవు దానికొరకు పట్టుదలతో యున్నప్పుడు, నీవు పొందుతావు.

నేను నిన్న రాత్రి చెప్పినట్లుగా, నీపనివాడు నీ పంటకు నీళ్ళు పెట్టుచున్నాడను కొందాము, నీవు అపొలములో మధ్యనిలబడియున్నట్లైతే, అక్కడ నల్లగా చీకటిగా యున్నది, నీవంటావు, "ఓ గొప్ప విద్యుచ్ఛక్తి, నాకు తెలుసు, నీవు పొలములోయున్నావు. ఇప్పుడు నేను తప్పిపోయాను. నేను ఎటు వెళ్ళుచున్నావో నాకు తెలియదు. నాకు వెలుగు ఇవ్వండి. అప్పుడు నేను ఎలా నదవాలో చూడగలను, అక్కడ పొలమును వెలిగించుటకు తగినంత విద్యుచ్ఛక్తి యున్నది". అది నిజము. అవునండి. కనీసము లైట్లు లేకుండానే, ఈగదిని వెలిగించుటకు తగినంత విద్యుచ్ఛక్తి అక్కడ యున్నది. కాని నీవు దానిని పాలించవలసియున్నది. ఇప్పుడు నీవు దాని కొరకు కేకవేయవలసియున్నది. చివరకు నీవు ఇక కేక వేయలేనంతవరకు కేక వేయవలసియున్నది, లేనిచో అది ఎన్నడూ వెలగదు. కాని నీవు విద్యుచ్ఛక్తి యొక్క నియమముల ప్రకారము నీవు పనిచేసినట్లుతే అప్పుడు నీవు వెలుగును పొందాతావు.

సరే, అది ఆరీతిగానే దేవునితో కూడా యున్నది. దేవుడు ఆకాశముల యొక్కము భూమి యొక్కము గొప్ప సృష్టికర్తయైయున్నాడు. నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగాయున్నాడు. ఆయన ఇంకనూ దేవుడై యున్నాడు. కాని ఆయన నియమముల ప్రకారము ఆయన సూచనల ప్రకారము నీవు నడిచినపుడు మాత్రమే ఆయన పనిచేయును. స్నేహితులారా, నేను దీనిని చెప్పుచున్నాను. అది ఎన్నడూ తప్పిపోవుట నేను చూడలేదు. అది తప్పిపోదు. ఇప్పుడు మనము గమనిద్దాం. లూకా 24:19 లో యేసు వారు రక్షించబడి, వాక్యప్రకారము శుద్ధీకరించబడిన తరువాత అపోస్తులులకు ఆయన ఆజ్ఞాపించియున్నాడు. ప్రభువైన యేసు నందలి విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడటం, యోహాను 17:17లో శుద్ధీకరించబడియున్నారు. యేసు చెప్పాడు “సత్యమందు వారిని చేయుము, నీవాక్యమే సత్యము”, ఆయన వాక్యమై యున్నాడు.

రోగులను స్వస్థపర్చుటకును, దయ్యములను వెళ్ళగొట్టుటకును, చనిపోయినవారిని లేపుటకును ఆయన వారికి అధికారమిచ్చెను, మరియు వారు సంతోషతో తిరిగి వచ్చిరి. (మత్తయి 10:1, లూకా 10:17-20), మరియు వారి పేర్లు గొట్టెపిల్ల జీవగ్రంధమందున్నవి. ఇప్పుడు దాని గుండా మనము ఎలా వెళ్ళుచున్నామో నీకు గుర్తున్నదా. కాని వారు ఇంకనూ మార్పుచెందియుండలేదు. మేసు సిలువ వేయబడు రాత్రి పేతురుతో చెప్పాడు “నీ మనస్సు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపచుమని చెప్పెను”, (లూకా 22: 31-32).

నీవు నిత్యజీవము నందు నమ్మికయుంచి యున్నావు. కాని పరిశుద్ధాత్మ వచ్చినపుడు అది నిత్యజీవమైయున్నది (యోహాను 5:24). శుద్ధీకరణ నొద్ద నీవు ఆత్మద్వారా కలుగజేయడినావు, కాని పరిశుద్ధాత్మలోనికి వచ్చు వరకు, నీవు ఎన్నడూ ఆత్మద్వారా జన్మించియుండలేదు. అది నిజము. తల్లి యొక్క గర్భములో యున్న బిడ్డ జీవమును కలిగియున్నది. ఆచిన్న కండరములు తన్నుకొనును. అది జీవమైయున్నది. కాని దాని నాసికా రంధ్రములోనికి జీవాత్మ ఊదబడినప్పుడు, అది మరొక జీవమైయున్నది. అది వేరైనది. అది అదియైయున్నది. అది....

నాప్రియమైన మెథడిస్టు సోదరుడా, పిలిగ్రిమో హోలీనెస్ వారు, నజరేనులు, వినండి, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము, శుద్ధీకరణకు వేరుగా యున్నది. శుద్ధీకరణ అనగా కడుగబడుట, అది జీవితమును సిద్ధపరుచుటయైయున్నది. కాని పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, అది జీవమై యున్నది. సిద్ధపాటు అనగా పాత్రను శుద్ధిచేయుట, కాని పరిశుద్ధాత్మ పాత్రను నింపుటయైయున్నది. “శుద్ధీకరణ” అనగా “పరిశుభ్రపర్చబడి సేవ కొరకు వేరు చేయబడుట”, పరిశుద్ధాత్మ దానిని సేవలో యుంచును (1కొరింధి 12:14-16), నీవు దేవుడు శుద్ధిచేసిన పాత్రమై యున్నావు.

ఇప్పుడు చూడండి, నీతికరణము ఆయనను ఎన్నడూ లోపల యుంచలేదు. శుద్ధీ కరణము కేవలము స్థలమును ఆయన కొరకు శుద్ధిచేసియున్నది. కాని పరిశుద్ధాత్మ

బాప్తిస్మము వచ్చినపుడు, అది ఆయనను ప్రజలలో యుంచినది. ఇప్పుడు బైబిలు ఏమి చెప్పుచున్నదో మనము కనుగొందాము. 1 కొరింథీ

12:13 లో మనము కనుగొంటాము, "ఒకే ఆత్మద్వారా మనము ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము", అని బైబిలు చెప్పినది. క్రీస్తు శరీరములోని ఒకే పరిశు ద్ధాత్మ ద్వారా మనము బాప్తిస్మము పొందియున్నాము. ఏదో చేతులు కలిపి మనము లోనికి రాలేదు, మనము దానిలోనికి చేరలేదు, మనము నీటి బాప్తిస్మము పొందిలోనికా రాలేదు. యేసు క్రీస్తు శరీరములోనికి పరిశుద్ధాత్మ ద్వారా మనము బాప్తిస్మము పొందియున్నాము. "కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షా విధియులేదు. (లోక సంబంధమైన శిక్షా విధిలేదు, నిన్ను వారు దేని గూర్చియు నిందించరు, క్రీస్తుయేసులోయున్న వారికి ఏశిక్షా విధియులేదు, శరీరమునుబట్టి కాక, ఆత్మననుసరించి నడుచుకొనువారు".

(రోమా 8:1).

ఆరీతిగానే నీ క్రైస్తవ్యమును విమర్శించుకొనవలెను. ఆరీతిగా నీవు విశ్రాంతిలో ప్రవేశించియున్నావని ఎరుగుదువు. లోకము నిన్ను ఏమాత్రము బాధించదు. నిశ్చయముగా. నీవు దానిని చూడగానే, దాని నుండి దూరముగా వెళ్ళిపోతావు. మంచిగా ఆలోచించునది ఏదో నీలోయున్నది. అక్కడే నీవున్నావు. " ఏ శిక్షా విధియులేదు" ఆరీతిగానే మనము శరీరములోనికి వెళతాము. మరియు నీవు నిత్యముగా భద్రపరచబడియున్నావు.

(ఎఫెసీ 4:30) బైబిలు ఆరీతిగా చెప్పియున్నది.

ఈయుగములో దైవికముగా బయలుపర్చబడిన సత్యములలో ఒకటి :

ఏవిధమైన అనుభూతి లేకుండా పొందే పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క మర్మము. క్రీస్తు అనే వ్యక్తి, ఆయన చేసిన అవే కార్యములను నీలో చేయటం.

ఏమిటి సంఘమా, కేకలు వేయటం, కరచాలనం చేయటం, భాషలతో మాట్లాడటం, లేక ఏయొక్క అనుభూతిని పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మముగా నేను తీసుకొనకపోవుట ఆకారణముచేతనే, అది మంచివే చూడండి అవన్నియు మంచివే, కాని దయ్యము ఎంతో నిజముగా వాటన్నింటినీ అనుకరించగలదు.

కాని పరిశుద్ధాత్మ దేవత్వమైయున్నది. దేవుడు మనిషిలో గుడారమేర్పరచుకొనియున్నాడు. అది అనుభూతి కంటే ఎక్కువైనది. అది భాషలు మాట్లాడుటకంటే ఎక్కువైనది. అది అత్మలో కేకలు వేయుట కంటే ఎక్కువైనది. అది ఏడ్చుటకంటే ఎక్కువైనది. సంఘములో చేరుటకంటే అది ఎక్కువైనది. అది, దేవుడు మానవుని నివశించుచున్నాడు. దేవత్వము, దేవుడే స్వయముగా అతనిలో గుదారమయ్యాడు, అప్పుడు అతడు మాట్లాడినపుడు, అది ఖచ్చితముగా దేవుడు మాట్లాడినట్లే, అదే యేసుక్రీస్తు యొక్క సంఘము.

ఇప్పుడు పరిశుద్ధాత్మను పొందుటకు నీవు (నీటిలో) బాప్తిస్మము పొందవలసిన పనిలేదు, ఏలయనగా నీహృదయము సరిగాయున్నప్పుడే నీవు పరిశుద్ధాత్మను పొందగలవు. చూశారా కారణము అ? కార్యములు 2:37-41 లో పేతురు సూత్రము నిచ్చియున్నాడు, "మార్పు మనస్సు పొంది, ప్రతివాడు యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు". కాని తరువాత అ? కార్య 10:44-48 లో, నీటి బాప్తిస్మము పొందకుండానే అన్యజనులకు దేవుడు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును ఇచ్చియున్నాడు. మీరు చూశారా, కాబట్టి చూడండి, అది నీహృదయస్థితిపై ఆధారపడియున్నది.

అప్పుడు పేతురు అన్నాడు, "మనము ఆదిలో పరిశుద్ధాత్మ పొందియున్నట్లుగా, వీరును పరిశుద్ధాత్మ పొందుట చూసి, మనము నీళ్ళకు వారిని ఆటంక పరచగలమా," మీరు చూశారా, అప్పుడు అతడు వారిని యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందమని బలవంతము చేసెను.

ఒక మనిషిని విమోచించిన రీతిగానే, ఆయన లోకమును విమోచించును. మనిషి ఏమి నమ్ముతాడు? అతడు నమ్మి, తరువాత బాప్తిస్మము పొందుతాడు, తరువాత అతడు రక్తము ద్వారా శుద్ధిచేయబడతాడు. శుద్ధీకరణము, అది వెస్లీ యొక్క వర్తమానము, తరువాత ఆయన పరిశుద్ధాత్మ అగ్నితో నింపుతాడు, లోకమును అతనిలో నుండి తీసివేస్తాడు, తరువాత ఆయన ఆత్మతో నింపుతాడు (లేక వాక్యముతో పరిశుద్ధాత్మ బాప్తిస్మము, యోహాను 6:63) నీవు దానిని నమ్ముచున్నావా? ఇప్పుడు, దానిని గమనించండి, అదేరీతిగా దేవుడు తన లోకమును విమోచించబోవుచున్నాడు.

దేవుడు తన స్థానమును, మూడు విధములుగా పనిచేయును. నీతికరణము, శుద్ధీకరణము మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మముతో తన ప్రజలలో అవతరించుట. అదే కార్యము. సాతాను కూడా క్రీస్తు మాదిరిలో అనుకరించుచున్నది. ఓ, సాతాను తన్ను తాను అవతారమెత్తు కొనును.

యేసు స్వయముగా తన ప్రజలలో అవతరించినపుడు, క్రీస్తులోయున్న జీవమే ఈవ్యక్తిలో యున్నది. అది ఏమైయున్నదో ఆజీవము చెపుతుంది. చూశారా?

పరిశుద్ధాత్మను పొందియున్నామని ప్రజలు చెప్పుట, మరియు వాక్యమును త్రోసివేయుట మీరు వింటారు, అక్కడ ఏదో తప్పుయున్నది. ఆవాక్యమును పరిశుద్ధాత్మ వ్రాసియున్నది(2 పేతురు 1:20-21), మరియు యేసు దీనిని చెప్పాడు, "నాఆత్మ ఒక మనిషిలో యున్నట్లయితే, అతడు నాకార్యములను చేయును" (యోహాను 14:12).

ఇప్పుడు చూడండి, యేసు వారికి చెప్పాడు (లూకా 24:49) "ఇదిగో నాతండ్రి యొక్క వాగ్ధానమును మీమీదికి పంపుచున్నాను, కాని మీరు యెరుషలేములోనికి వెళ్ళి కనిపెట్టండి...." తండ్రి యొక్క వాగ్ధానము ఏమిటి? యోవేలు 2:28-32, ఏమిటి? ఆయన తన ఆత్మను క్రుమ్మరింపబోవుచున్నాడని మనము కనుగొంటాము. యెషయ

28:11 లో అక్కడ నత్తి పెదవులు మరియు అన్యభాషలు, అవన్నియు అక్కడ యున్నవి. వారు అక్కడకు వెళ్ళియున్నారు. మనము దాని గుండా వెళుతూ యుండగా....

బహు ఒకరు చెప్పారు, " ఎందుకు, మనము తగినంతగా కనిపెట్టియున్నాము. కాబట్టి విశ్వాసము ద్వారా మనము దానిని అంగీకరిద్దాం". అది మంచి బాప్టిస్టు సిద్ధాంతము, కాని అది వారితో పనిచేయదు, సోదరులారా, కాబట్టి ఇప్పుడు, మొదటి సంగతి నీకు తెలుసా, అది ఒక యదార్ధతగా మారవలసియున్నది, కాబట్టి వారు, వారి పరిచర్య మీద వాక్యము ఋజువు చేయబడుట కొరకు కనిపెట్టె యుండిరి. నీవు పరిశుద్ధాత్మను వెదుకుటకు వచ్చినపుడు, నీవును అదే పనిచేస్తావు.

అవును, విశ్వాసము ద్వారా నీవు దానిని అంగీకరించవచ్చును, నీవు క్రీస్తును విశ్వాసము ద్వారా అంగీకరించవలసియున్నది, అది ఖచ్చితముగా నిజము. మరియు విశ్వాసము ద్వారా నీవు పరిశుద్ధాత్మను అంగీకరిస్తావు. కాని అప్పుడు, నీవిశ్వాసము అంగీకరించబడినట్లుగా, పరిశుద్ధాత్మ వచ్చి ఒక ఋజువుగా నీకు సున్నతిని ఇచ్చును (ఎసెఫీ 1:13-14). నీవు చూశావా చూశారా అబ్రహాము దేవునిని నమ్మెను మరియు అది అతనికి నీతిగా ఎంచబడెను. కాని దేవుడు అతని విశ్వాసమును అంగీకరించినందుకు సున్నతిని ఒక గురుతుగా అతనికి ఇచ్చెను (రోమా 4:9-12). కాబట్టి దానినే మనము తప్పక చేయవలసియున్నది. అది ఏదో కార్యము చేయువరకు మనము పరిశుద్ధాత్మ కొరకు కనిపెట్టవలసియున్నది. మనము భాషలతో తప్పక మాట్లాడియున్నామని కాదు, మనము ఆత్మలో నాట్యమాడియున్నామని కాదు, ఏదో ఉద్రేకము వచ్చినదని కాదు, ఏదో కేకలు వేశామని కాదు, మనము మార్పు చెందువరకు, చివరకు ఏదో నిజముగా సంభవించు వరకు మనము కనిపెట్టవలసియున్నది. అది ఏరూపములో నీలోనికి వస్తుందో నేను లెక్క చెయ్యను, అది జరగవలసినట్లుగా జరిగినది. అది ప్రాముఖ్యమైన విషయము.

బాషలతో మాట్లాడుట నేను నమ్ముతాను. ఆమిగిలిన కార్యములన్నియు మంచివే. కాని దానికై అది అంతమాత్రమున పనిచేయదు, నీకు తెలుసా, అది పనిచేయదు, నీకు తెలుసా, అది పనిచేయదు. కాబట్టి అది దానిని చేయలేదు. భూతవైద్యులు, మాంత్రికులు భాషలతో మాట్లాడుట మరియు నాట్యమాడుట నేను చూశాను. చూశారా? నిశ్చయముగా. ఒక పెన్సిల్ను వారు క్రిందపడవేసినపుడు, అది అన్య భాషలను వ్రాసియున్నది, మరియు మరొకరు లేచి ఆభాషలకు అర్ధము చెప్పారు (చూశారా, అది నిజము). సత్యమును చెప్పారు. అది నిజము. ఖచ్చితముగా ఏమి జరిగియున్నదో వ్రాశారు, అది ఖచ్చితముగా వారు వ్రాసినట్లేయున్నది.

"మనుషుల భాషలతోను, దేవదూతల భాషలతోను నేను మాట్లాడినను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్ధుడను." (1 కొరింథీ 13:1-3). చూశారా? నేను అది చేసినప్పటికీ. చూశారా? నీవు పరిశుద్ధాత్మను కలిగియున్నావనుటకు, వాటి వలన ఏమియు

అర్ధము లేదు. కాని,  ఆయన, ఆవ్యక్తి, క్రీస్తు యొక్క అమర్త్యపు ఆత్మ, నీ వ్యక్తిగత రక్షకుడైనపుడు, నిన్ను మార్చినపుడు, నీ ఉద్దేశ్యములను తిన్నగా కల్వరిలోనికి నెట్టినపుడు, అనగా ఈ వాక్యములోనికి, ఏదో జరిగినది. అవునండి. అవునండి. ఏదో జరిగియున్నది. దాని గూర్చి నీకు ఎవరూ చెప్పనవసరములేదు. అది జరిగినపుడు నీవు తెలుసుకుంటావు.

ఈక్రొత్త ద్రాక్షారసము, ప్రత్యక్షతను తెచ్చిపుడు, అప్పుడది బయలుపర్చబడియున్నది, అది పెంతికోస్తునొద్ద ఆరీతిగానే యున్నది. వారి మీద ఆత్మ క్రుమ్మరించబడియున్నదని వారు ఎరిగియున్నారు, ఇది జరుగునంతవరకు వారు కనిపెట్టియుండిరి. మరియు ప్రత్యక్షత యొక్క సాక్ష్యము ఋజువు చేయబడినప్పుడు, అప్పుడు వారి మీద ఉత్తేజము ఉన్నది.

వారు తప్పక దానిని చేశారు. వారి నుండి ఆవిరిపైకి లేచినది. వారు తిన్నగా వీధులలోనికి వెళ్ళారు, అక్కడ ప్రజలు వారిని చూసి తలుపులు మూసుకొన్నారు. వారు వీధులలో తిరిగారు. ఒక చిన్నగుంపు వారికి సువార్త ప్రకటించుట చూసి, వారు భయపడియున్నారు. అది నిజము. చూశారా ఏదో జరిగియున్నది, కారణము నిజవాక్యము యొక్క వాగ్దానము ఋజువు చేయబడినది (అ?కా? 2:1-36).

ప్రశ్న: తక్షణమే పరిశుద్ధాత్మను పొందుటకు, లేక పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మమును, మధ్య ఏదైనా భేధమున్నదా ఒక వ్యక్తి భాషలతో మాట్లాడతాడా? కాని యెడల, ఎల్లప్పుడు ఏప్రత్యక్షత తెలియబడుతుంది?.

సరే ఒక బిడ్డకు జన్మనిస్తూ, ఒక స్త్రీ ఎరుగకుండా ఉంటుందని నీవు ఊహించగలవా? ఆమె స్పృహకోల్పోయి ఉంటుంది. దానిని ఎరుగదు. అలాగుననే నీవు ఎరగకుండా పరిశు ద్ధాత్మను పొందలేవు. అక్కడ నీలో ఏదో జరుగుతుంది. చూశారా నిన్ను ఏదో అక్కడ మార్చినది. నీవు పూర్తి క్రమము, నీపూర్తి ఆత్మీయ క్రమము తిరిగి నూతనముగా చేయడినది. మరియు నీవు క్రీస్తులో నూతన సృష్టిగామారియున్నావు. బైబిలు దానిని చెప్పిన రీతిగా, నీవు క్రీస్తులో ఒక నూతన సృష్టి ( 2 కొరింధీ, 5:14). నీకు అది తెలియును.

ఇప్పుడు, నీవంటావు, " బ్రదర్ బ్రైనోం, అప్పుడు ఒక మనిషి పరిశుద్ధాత్మను పొందుటకు భాషలతో మాట్లాడవలెనని నీవు నమ్మవా?" అతడు పరిశుద్ధాత్మను కలిగియున్నదని. ఋజువు చేయటకు కాదు.

మీలో ప్రతి ఒక్కరూ నా సంఘములో భాషలు మాట్లాడవలెనని నేను కోరుచున్నాను. వారు దానిని చేయవలెనని నేను కోరుచున్నాను. నేను నమ్ముతాను, నీవు దేవుని అడిగినట్లయితే, దేవుడు నీకు దానిని అనుగ్రహించును. కానీ మీకు నన్ను చెప్పనియ్యండి, భాషలతో మాట్లాడు. అనేకమందిని నేను ఎరిగియున్నాను, వారిలో పరిశుద్ధాత్మ లేదు.

కాని ఒక్క సేవకుడు కూడా, తనకు తాను మరియు సంఘముతో యధార్ధముగా లేదు, కాని తన సంఘమునకు దానినే తప్ప ఇంకేమియు చెప్పుట లేదు. దయ్యము

దానిని అనుకరించగలదు. పౌలు దానిని 1కొరింథీ 13:1-10 లో చెప్పియున్నాడు,.... "పూర్ణమైనది. వచ్చినపుడు పూర్ణము కానిది నిరర్థకమగును". లేక పరిపూర్ణమైనది తెలియజేయబడినపుడు.

సంఘము నీతీకరణము ద్వారా పడిపోయి యున్నది. మార్టిన్ లూథర్ శుద్ధీకరణము ద్వారా పడిపోయియున్నది, వెస్లీ. కాని అది, పరిశుద్ధాత్మ యొక్క కాలమునకు వచ్చినపుడు, వారు వారి రంగులను చూపిస్తారు, దానితో ఏదియు చేయుట వారికి ఇష్టము లేదు. నజరేనులు, పిలిగ్రిమ్ హోలినెస్ వారు, దేవుని సంఘమువారు, శుద్ధీకరణమునందు నమ్మికయుంచువారందరూ, నీవు ఒక వ్రేలును దానికి ఉంచలేవు, అది నిజమైయున్నది. కాని అది సరిహద్దు గీతకు వచ్చిపుడు, క్రొత్త జన్మ కొరకైన పరిశుద్ధాత్మను పొందే స్థలమునకు వారు తిన్నగా వచ్చినపుడు, అప్పుడు దయ్యము ఏమిచేయును? వాడు చుట్టూ వచ్చి దానిని త్రిప్పివేయును. ఓ దాని నుండి ప్రజలను దూరముగా యుంచుటకు, వాడు తాను ఎరిగిన శక్తిలో సమస్తమునూ చేయును.

యుగములన్నిటి గుండా క్రింద వరకు, వారు పరిశుద్ధాత్మను పొందియున్నారు, కాని అది ఇప్పుడు వారు పొందిన పరిమాణములో కాదు. కారణము ఇది ప్రారంభమునకు పునరుద్ధరణమైయున్నది (మలాకీ 4:5-6), ఇప్పుడు, ఈసంఘకాలముతో వర్తమానము కుమ్మరించబడియున్నది. కాని సంఘ శరీరము, దానికై అది, అంతా కలిపి.... ఈ ఆలయమువలె, మన మంటాము, అక్కడకు ఆమె సంఘమునకు వస్తుంది. ఈ ఆలయము (అనగా కట్టడము) పరిశుద్ధాత్మ గుడారము కాదు. అలాటిది ఏదీలేదు, సంఘములోనికి వచ్చువ్యక్తులు, పరిశుద్ధాత్మ గుడారములై యున్నారు. వారు పరిశుద్ధాత్మను కలిగియున్న గుడారములు, కాని ఆగుంపు శరీరము కూర్చొన్న చర్చి (కట్టడము) కాదు.

ప్రవక్త వర్తమానము యొక్క చివరలో చెప్పాడు, "నేను ఆయనను ప్రేమింతును" మీ హృదయమంతటితో దానిని పాడండి, నిజమైన మాధుర్యమైనది ఏదో మీలోనికి వచ్చుట స్పృశించండి, అది పరిశుద్ధాత్మయైయున్నది.

అప్పుడు ఆయన ప్రార్థించాడు, ఆత్మతో నన్ను నింపుము. నీప్రేమ యొక్క గురుతును నాకిమ్ము, అది పరిశుద్ధాత్మ, అది మాధుర్యముగా, మృధువుగా నన్ను జీవింపచేస్తుంది. క్రీస్తులో యున్న జీవితమును నన్ను జీవించనిమ్ము ఇతరుల కొరకు నా హృదయము మండుతుంది. నేను ప్రతి ఒక్కరిని క్రీస్తు యొద్దకు తెచ్చు వరకు, పగలు మరియు రాత్రి ఏమాత్రము విశ్రమించను.

పరిశుద్ధాత్మ ఒక గురుతైయున్నది. అనగా రక్తము నీ హృదయమునకు అన్వయించ బడినది. రక్తము అన్వయిచబడినట్లుగా అది గురుతై యున్నది, అది ఎన్నడూ అన్వయించ బడనట్లైయితే, అప్పుడు గురుతు రాదు (నిర్గమ 12:13). నీవు గ్రహించియున్నావా? "ఆమెన్" చెప్పుము. రక్తము తప్పక అన్వయించబడవలసియున్నది, అప్పుడు గురుతు

వస్తుంది. విమోచనా రక్తము అన్వయించబడియున్నదని, అది గురుతైయున్నది, మరియు నీప్రయాణపు చార్జీ చెల్లించబడినది. దేవుడు నిన్ను దీవించును.

***=వటవతీవఅ౻వం:***


1. ప్రశ్న–జవాబులు (59–1223), సి.ఐ.డి. పేజి. 483.
2. పరిశుద్ధాత్మపై ప్రశ్న జవాబులు, సి.ఐ.డి. పేజి. 416 2.
3. దేవుడు ఏర్పరచిన ఆరాధనా స్థలం. (65–0425) పేరా. 95.
4. హెబ్రీ, 4వ, అ?ము, పేజి. 154, పేరా, 209.
5. అయ్యలారా, ఇదే నా ఆ సమయం. పేజి. 31.
6. సత్యసాక్షి సాక్ష్యము. పేరా, 186.
7. నేనెలా జయించగలను, పేరా పేజి. 49
8. ప్రశ్న–జవాబులు (54–0130వీ) సి.ఐ.డి. పేజి. 65.
9. కోత కాలము పేరా. 333.
10. రెండవ ముద్ర, ముద్రల గ్రంథం, పేజి. 204–205.
11. నాల్గవ ముద్ర, ముద్రల గ్రంథం, పేజి. 289.
12. ప్రశ్నలు–జవాబులు (64–0830వీ) సి.ఐ.డి. పేజి. 1124
13. దేవ దూషణ నామములు, పేజి. 19.
14. గురుతు (63–0901వీ) పేజీ. 61.